క్లుప్తంగా

టీ షర్టుల పంపిణీ

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర పోటీలకు సంబంధించిన టీషర్టులు, టోపీలను సర్పంచ్ చెవుల సుజాత బుధవారం పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ సంజన్న, పంచాయతీ కార్యదర్శి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి వితరణ

పగిడ్యాల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అండర్ -17 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. 12 మంది కబడ్డీ క్రీడాకారులకు పూర్వ విద్యార్థి రమేష్‌గౌడ్ క్రీడా దుస్తులను బుధవారం అందజేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేయడం అభినందనీయమని హెచ్‌ఎం మధుసూదన్‌రావు అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది పూర్వ విద్యార్థిని దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు రషీద్‌మియ్య, సుదర్శన్‌రెడ్డి, మోహన్ గౌడ్, క్రీడాశ్రీ పీతాంబరరెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

ఈవీఎంలపై అవగాహన



బొల్లవరంలో ఈవీఎం మిషన్లు గురించి అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

నందికొట్కూరు రూరల్: మండలంలోని గ్రామాలలో ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన అవసరమని తహసీల్దార్ రాజశేఖర్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో రెవెన్యూ అధికారులు గ్రామస్తులకు ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్వో మద్దిలేటి, రెవెన్యూ సిబ్బంది వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు ఓటింగ్‌పై అవగాహన

ఆత్మకూరు: మండలంలోని బైర్లూటి, కొట్టాల చర్వు చెంచు గూడేల్లో బుధవారం ఓటింగ్ విధానంపై గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఆర్‌ఓ వెంకటకృష్ణ, తహసీల్దార్ ఉమాదేవి ఓటు ఎలా వేయాలి, ఓటు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

రామాలయ పునఃనిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు: మండలంలోని వెంకటాపురం, కృష్ణాపురం గ్రామాల సమీపంలో వెలసిన శ్రీరామసీత సమేత ఆంజనేయస్వామి దేవస్థానం పునఃనిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, ఆలయార్చకులు శ్రీనివాస ఆచారులు మాట్లాడుతూ 300 ఏళ్ల చరిత్ర కలిగిన దేవాలయం శిథిలావస్థకు చేరిందని, అప్పట్లో ఈ దేవాలయాన్ని సాంబయ్య ఆచారి అనే భక్తుడు నిర్మించినట్లు తెలిపారు. శ్రీశైలానికి ఉగాది, మహాశివరాత్రి సందర్భంగా కాలినడకన వచ్చే భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ఆలయాన్ని మరింత విశాలంగా, సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ

పాములపాడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ గులాబ్‌షా క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్లను బుధవారం పంపిణీ చేశారు. సెంట్రల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారి సహకారంతో 21 మందికి ఈ కిట్లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ రవికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జూపాడుబంగ్లా: క్రీడల వల్ల మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందని వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి అన్నారు. ఆడుదాం-ఆంధ్రా క్రీడల్లో భాగంగా బుధవారం మండ్లెం సచివాలయం-2 పరిధిలోని బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభించారు.

పాములపాడు: మండలంలోని చెలిమిల్ల, యర్రగూడూరు గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను చెలిమిల్ల సర్పంచు కోట్ల చంద్రారెడ్డి, యర్రగూడూరు ఎంపీటీసీ దర్గాబాయి ప్రారంభించారు. పీడీలు రాజశేఖర్, నాగరాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ రూరల్ మార్ట్ వాహనం ప్రారంభం

ఆత్మకూరు: మహానంది మండలంలో నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి మొబైల్ రూలర్ మార్ట్ వెహికల్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించేందుకు ఈ వెహికల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నవయూత్ అసోసియేషన్ డైరెక్టర్ నరసింహులు, ఎఫ్‌పీఓ చైర్మన్ లక్ష్మయ్య, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేల్పనూరులో అభివృద్ధి పరుగులు

స్వగ్రామ అభివృద్ధి బుడ్డాకు ఇష్టం లేదా?

- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఎంపీ పోచాతో కలిసి వేల్పనూరులో పీహెచ్‌సీ, పలు అభివృద్ధి పనుల ప్రారంభం
- గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగింది
- మళ్లీ జగనన్న సీఎం అయితేనే పేదలకు మేలు





వేల్పనూరులో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, పెంచిన పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వెలుగోడు: టీడీపీ నేత బుడ్డా రాజశేఖరరెడ్డికి తన సొంత గ్రామం వేల్పనూరు అభివృద్ధి చెందడం ఇష్టం లేదా అని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నిలదీశారు. 40 ఏళ్లుగా నియోజకవర్గంలో రాజకీయాలు చేస్తున్న కుటుంబం సొంత గ్రామాన్ని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఎప్పుడూ జరగని అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే జరిగిందని ఉద్ఘాటించారు. వేల్పనూరు గ్రామంలో నాడు-నేడు కింద రూ.1.80 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేల్పనూరు నుంచి జంబులమ్మ వయా అబ్దుల్లాపురం వరకు రూ.4.71 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి బుధవారం ప్రారంభించారు.

రూ.1.80 కోట్లతో వేల్పనూరులో పీహెచ్‌సీ నిర్మాణం

ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ..వేల్పనూరు గ్రామం అధ్వానస్థితికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని ధ్వజమెత్తారు. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అభివృద్ధి జరగడం లేదని మీటింగ్స్‌లో ఆరోపిస్తుంటారని, ఆయన సొంత ఊర్లోనే రూ.1.80 కోట్ల నిధులతో నూతన పీహెచ్‌సీని ప్రారంభించామని చెప్పారు. వేల్పనూరు పీహెచ్‌సీని మొదట్లో సందర్శిస్తే గబ్బిలాలు దర్శనమిచ్చాయని, భవనం నీరు కారుతూ అధ్వానంగా ఉండేదన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా పీహెచ్‌సీ రూపురేఖలు మార్చానని చెప్పారు. ఇది కాదా అభివృద్ధి అంటే అని ప్రశ్నించారు. ఇదే గ్రామంలో రెండు సచివాలయాలు, హెల్త్ సెంటర్, ఆర్‌బీకే నిర్మించామన్నారు. ఇదంతా అభివృద్ధి కాదా అని నిలదీశారు.

అభివృద్ధికి మోకాలడ్డు

అంకాలమ్మ దేవాలయం నుంచి రేగడగూడురు కేసీ కెనాల్ వరకు ప్రధాన రహదారి గుంతలమయంగా ఉండేదని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఈ రోడ్డును త్వరగా సీసీ రోడ్డు నిర్మించాలని ఆదేశించామన్నారు. వాటర్ ప్లాంట్‌కు మూడేళ్ల క్రితం భూమిపూజ చేస్తే పనులు చేపట్టకుండా టీడీపీ నేత అడ్డుపడ్డారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాత భవనాలను టెండర్ వేసి తొలగించాలని ప్రయత్నం చేస్తుంటే అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. వేల్పనూరులో అభివృద్ధి జరగడం ప్రతిపక్ష నేతకు ఇష్టం లేనట్లుగా ఉందన్నారు. పీహెచ్‌సీ చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయించి పార్క్ నిర్మిస్తామని చెప్పారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట ఇళ్ల స్థలాలు ఇచ్చామని, ఇక్కడ ఇళ్లు నిర్మించుకుంటే అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు నీటి విడుదల సమయం అయిపోయినా కూడా తూడిచెర్ల తూము నుంచి 10 రోజుల పాటు నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. చంద్రబాబు అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు తయారవుతున్నారని మండిపడ్డారు. మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే అన్ని సంక్షేమ పథకాలు, నవరత్నాలు కొనసాగుతాయన్నారు.

మాది చేతల ప్రభుత్వం

దేశం మొత్తంలో ఏపీ ఆసుపత్రుల్లోనే వైద్యులు పూర్తి స్థాయిలో ఉన్నారని, మిగతా రాష్ట్రాల్లో వైద్యుల కొరత ఉందని ఎంపీ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. జగనన్న చెబితే చేస్తారని, మాట తప్పడని, ఇది చేతల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, ఆర్‌అండ్ బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ సులేమాన్, ఎంపీటీసీలు తోయ జనాభారెడ్డి, వెంకటరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బన్నూరు అంకిరెడ్డి, వంగాల నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ సర్దార్‌మియా, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపం రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడులో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

- వెలుగోడు పట్టణం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. జమ్మినగర్‌తండాలో ఎన్ఆర్‌ఈజీఎస్, ఏ హెచ్‌ఎం నిధులు రూ. 20.80 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్-4 , రోఖియాబీ దర్గా సమీపంలో రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు.
- తెలుగుపేటలోని సచివాలయం -1 పరిధిలో జీజీఎంపీ నిధులు రూ.17.20 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు.
- పట్టణంలో ఎంజీఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.23.94 లక్షలతో నిర్మించిన రెండు రైతు భరోసా కేంద్రాలను, కాలేజీ బైపాస్ రోడ్డు షాదీఖానా సమీపంలో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.
- గండిపేటలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, కల్వర్టులను ప్రారంభించారు.
- పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో నూతనంగా పెంచిన మూడు వేల రూపాయల పింఛన్లను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.
- పట్టణంలోని రొఖియబీ దర్గా వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

అడిగిన ప్రతి కుటుంబానికి పని

కొత్తపల్లి: అడిగిన వెంటనే ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తామని ఏపీఓ రేష్మ తెలిపారు. బుధవారం స్థానిక ఎస్ఆర్ ఈజీఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని ఆయా గ్రామాలలో పని అడిగిన ప్రతి కుటుంబానికి వెంటనే కల్పిస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి త్వరగా పనులు గుర్తించాలని సూచించారు. అదేవిధంగా జాబ్‌కార్డుకు ఆధార్ లింక్‌లేని వారికి ఎన్‌పీసీఐ ద్వారా ఆధార్ అథంటికేషన్ త్వరగా చేయాలని చెప్పారు.

దశరథరామిరెడ్డిని విడుదల చేయాలి

ఆత్మకూరు: రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డిని వెంటనే విడుదల చేయాలని సామాజిక రాయలసీమ మహాసభ కన్వీనర్ డాక్టర్ నాగన్న కోరారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2016 మే 31న సిద్ధేశ్వరం అలుగు కోసం చేపట్టిన నిరసన దీక్షలో రాయలసీమ జిల్లాల నుంచి దాదాపు 30 నుంచి 40 వేల మంది రైతులు, నాయకులు విద్యార్థులు, మహిళలు, మేధావులు స్వచ్ఛందంగా పాల్గొన్నారని చెప్పారు. ఆనాటి దీక్షల్లో పాల్గొన్న నాయకులపై , ప్రజలపై ఎలాంటి క్రిమినల్ కేసులు ఉండబోవని కోర్టు హామీ ఇచ్చిందని చెప్పారు. రాయల సీమ ప్రాంత నోరు నొక్కుతూ హక్కుల గురించి ప్రశ్నించే వారిని శిక్షించడం అన్యాయమని, సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని కోరారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి



పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, బీసీ నాయకులు

నందికొట్కూరు: నిత్య చైతన్యమూర్తి సావిత్రీబాయి పూలే అని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పార్వతి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా సంఘాల నాయకులు సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు విజయ్‌కుమార్, గోకారి, శివమణి తదితరులు పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా: తర్తూరు ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, బీసీ సంఘం నాయకుడు కరుమూర్తి, హెచ్‌ఎం జాకీర్‌హుసేన్ సావిత్రీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాములపాడు: స్థానిక జ్యోతీరావుపూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సావిత్రీ విగ్రహాని వివేకానంద స్కూలు కరెస్పాండెంట్ గోపాల్, ప్రజా సంఘాల నాయకులు మురళి, స్వామన్న, అంకన్న, బాలస్వామి తదితరులు నివాళులర్పించారు.

ఆత్మకూరు: పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు, నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బాలస్వామియాదవ్ సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు.

వెలుగోడు: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏపీయూఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఆపాస్ వెలుగోడు మండల శాఖ అధ్యక్షులు ఎస్. నాగసుబ్బ నాయక్, ఎంఈఓ బి. బ్రహ్మం నాయక్, నాగ బ్రహ్మం, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నళిని తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంప్రాజెక్ట్: ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో సావిత్రీ బాయిపూలే జయంతిని నిర్వహించారు. జూనియర్, డిగ్రీ కళాశాలల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాళ్లు సూర్యనారాయణ, డా.ఎమ్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

పాములపాడు: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం మండలంలోని మద్దూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం ఫేస్- 2 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.4.80లక్షలతో 1.30 మీటర్ల పొడవునా సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం కాలనీలో పర్యటించారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ, పథకాలు అందాయా.. లేదా ఆరాతీశారు. అలాగే ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోగురు సరోజినీ వర్ధినియ, ఎంపీటీసీ బషీరాహ్మద్, తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ గోపీకృష్ణ, కో ఆప్టెడ్ ముర్తుజావలి, నాయకులు ధర్మారెడ్డి, ముడియాల రమణారెడ్డి, జబ్బార్, బాలీశ్వరరెడ్డి, మహ్మద్‌గౌస్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం



మహిళకు జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఏబీఎం పాలెంలోని 1వ సచివాలయం పరిధిలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగనన్న పెద్ద పీట వేశారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజల ఆరోగ్య రక్షణ కవచం లాంటిదని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలరు చిన్నరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉపేంద్రారెడ్డి, గోవిందరెడ్డి, రామకృష్ణ, రమేష్, చిన్న సుంకన్న పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

ఆత్మకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు రషీద్ అన్నారు. పట్టణంలోని ఎస్సీజీపాలెం సచివాలయం పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. డా.షాజిదా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ఆత్మకూరు: మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి రామ్‌నాయక్, రణధీర్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు నాగన్న, గోవిందరాజు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇస్మాయిల్, స్వాములు, జీవరత్నమ్మ, మణమ్మ తదితరుల పాల్గొన్నారు.

'సిద్ధాపురం' నుంచి సాగునీరు విడుదల చేయాలి

ఆత్మకూరు: వెలుగోడు రిజర్వాయర్ నుంచి సిద్ధాపురం చెరువుకు నీళ్ల వదలాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సీపీఎం నాయకులు రాజశేఖర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కొత్తబస్టాండ్ ఎదుట బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సిద్ధాపురం చెరువు కింద రైతులు పొలాలను సాగు చేశారని, నీరు సమృద్ధిగా లేనందున పంటలు ఎండిపోయే పరిస్థి తి నెలకొందన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నుంచి సిద్ధాపురం చెరువు కు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, శంకర్, వీరన్న, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

మట్టి టిప్పర్ల నిలిపివేత

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని కోళ్ల బావాపురం గ్రామం నుంచి నేషనల్ హైవేకు మట్టి తరలించే టిప్పర్లను గ్రామస్తులు బుధవారం అడ్డుకున్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్లు, నాగరాజు మాట్లాడుతూ తమ గ్రామానికి వెళ్లే రహదారిలో లారీలు అధికంగా వెళ్తుండటంతో రోడ్డు గుంతలు పడి చెదిరిపోతోందన్నారు. దీని వల్ల తమ గ్రామానికి రాకపోకలు చేయడానికి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు అన్నారు. గ్రామస్తులు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ హుసేన్‌బాషా అక్కడికి చేరుకుని వారితో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల ఎంపిక

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ ఆత్మకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మండలాల కమిటీలను ఏర్పాటు చేశారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్‌మీర్, ఉపాధ్యక్షులుగా నాగరాజు, సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శులుగా జయకృష్ణ, వరాలమాలిక్, రామచంద్రయ్య, ఖమ్రుద్దీన్, కార్యదర్శులుగా చాంద్‌బాషా, రామకృష్ణ, శ్రీను, జోసఫ్, ఎండీ వలి, శ్రీరాములు, వీఎస్ మొద్దీన్, శివమ్మ, జాయింట్ కార్యదర్శులుగా వెంకటేశ్వరరెడ్డి, ఖాజనూరుద్దీన్, చంద్ర, శ్రీనివాసగౌడ్, లక్ష్మీదేవి , మద్దిలేటి, చిలకలదాము, చక్రధర్ నియమితులయ్యారు.

ఆత్మకూరు మండల కమిటీ..

ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా బి.రాజమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఈశ్వరరావు, మౌలాలి, ప్రధాన కార్యదర్శులుగా భాస్కర్, శ్రీనివాసగౌడ్, రమేష్, ట్రెజరర్‌గా రమణారెడ్డి, కార్యదర్శులుగా జీవరత్నం, మాణిక్యం, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరనాయక్, అల్లిబాషు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అంకమ్మ, రఫిక్, శారద, శివారెడ్డి, ఎస్తేరమ్మ, చంద్రకళ, శ్రీనివాసయాదవ్, రవీంద్రనాయక్, శశిధర్, లింగస్వామి, బ్రహ్మయ్య, పార్వతమ్మ, నరసింహారావు ఎంపికయ్యారు.

బండిఆత్మకూరు మండలం..

బండిఆత్మకూరు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా ఎలే శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా చంద్రాయుడు, బాబు, ప్రధాన కార్యదర్శులుగా గోపాల్‌రెడ్డి, హుస్సేన్‌బాషా, శివలింగం, ట్రెజరర్‌గా బాల ఈశ్వర్‌రెడ్డి, కార్యదర్శులుగా సుబ్బారెడ్డి, శిరోమణి, రవీంద్రనాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుభాషిణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వెంకటరామిరెడ్డి, ఆలియా, నాగేశ్వరరెడ్డి, మహబూబ్ బాష, రహీమ్, శివశంకర్, బాలమద్దిలేటి, శాందేవి, కోటేష్, జమాల్, బాష, దాసరి శ్రీనివాసులు, నబీరసూల్, అనంతయ్య, వెంకటరాముడు, దూదేకుల దస్తగిరి, బాలబద్దిలేటిలను నియమించారు.

మహానంది మండలం..

మండల అధ్యక్షుడిగా కె.మహేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా నరసింహులు, నాగేశ్వరరెడ్డి, కొండయ్య, ట్రెజరర్‌గా మండ్ల మధు, కార్యదర్శులుగా రమేష్, శ్రీనివాసులు, మధువలి, శివారెడ్డి, నల్లబోతుల తిరుమలమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లక్ష్మీదేవి, పరమేష్, షరీఫ్, మధురామయ్య, రంగన్న, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరెడ్డి, మహమ్మద్ రఫి, చలం శిరీష, శ్రీనివాసులు, లక్ష్మీదేవి, నాగశేషులు, మద్దిలేటి, వెంకటయ్య, తిరుపాల్ నియమితులయ్యారు.

వెలుగోడు మండలం..

మండల అధ్యక్షుడిగా అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తెలుగు రమణ, రామ్మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా సుదర్శన నాయుడు , మహమ్మద్ హుస్సేన్, ప్రమీలమ్మ, ట్రెజరర్‌గా శ్రీనమ్మ, కార్యదర్శులుగా ఆంజనేయులు, నంగనంది గోపాల్, రాజు, నాగలక్ష్మీబాయి, షంషూర్. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గొల్లస్వామన్న, లబ్బిబాలు, రాజు, నీల నాయక్, పెద్ద హుస్సేన్‌సాహెబ్, కరిముల్లా, ఆకుల చిన్నమధు, వెంకటేశ్వర్లు, శేఖర్ ,రొడ్డ నాగేశ్వరమ్మ, యల్లా శేషులు, మంగళ శ్రీనివాసులు, రామకృష్ణ, సుద్దుల శ్రీను, లక్ష్మయ్య ఎంపికయ్యారు.

శ్రీశైలం మండలం..

మండల అధ్యక్షుడిగా జింకా గుండయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా బుడ్డయ్య, మార్కండేయులు, ప్రధాన కార్యదర్శులుగా ఆంజనేయులు, శివశంకర్, ప్రభావతమ్మ, ట్రెజరర్‌గా శేఖర్, కార్యదర్శులుగా ఆంజనేయులు, ముస్తఫా, కన్నయ్య, కొండబాబు, రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సుజాత, శివయ్య, నసిమున్నీసా, నాగమ్మ, మురళీ, సంజీవయ్య, దేవయ్య, వెంగరుడు, దావేద్, హుస్సేన్, మహేష్ బాబు, షఫి, వెంకటేశ్వర్లు, కృష్ణ, మల్లికార్జున, వెంకటసుబ్బయ్య, వై.రాజులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేశారు.

ఒంగోలు జాతి పశువుల వేలం

ఆత్మకూరు: మహానంది మండలంలోని పశుపరిశోధనా స్థానంలో బుధవారం 61 ఒంగోలు జాతి పశువుల వేలం పాట నిర్వహించారు. వేలంలో కోడె దూడ నంబర్ 1654ను అత్యధికంగా రూ.35,500లకు రైతు దక్కించుకున్నాడు. పశు పరిశోధన స్థానానికి రూ.6,18,500 ఆదాయం సమకూరింది. డా.సురేష్‌బాబు, చైర్మన్ డా.సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

ఆత్మకూరు: మండలంలోని నల్లకాల్వ సమీపంలో బుధవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలైనట్లు ఎస్ఐ వెంకట నారాయణరెడ్డి తెలిపారు. గాయపడిన సిద్ధాపురం గ్రామానికి చెందిన బన్ని, ఆత్మకూరు పట్టణంలోని అక్కిరాజు కాలనీకి చెందిన ప్రకాష్‌రావును ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నిందితులకు జరిమానా

మహానంది మండలంలోని నల్లమల అటవీపరిధిలో ఇటీవల అడవి పందులను వేటాడిన నిందితులకు రూ.40 వేల చొప్పున జరిమానా విధించినట్లు చలమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. అడవి జంతువులను వేటాడడం చట్టరీత్యా నేరం అన్నారు.

మాట ఇచ్చాడు.. నెరవేర్చాడు

- పింఛన్ రూ.3వేలకు పెంచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- దేశంలోనే అత్యధిక పింఛన్
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- పాములపాడు, కొత్తపల్లిలో పెంచిన, కొత్త పింఛన్ల పంపిణీ



కొత్తపల్లిలో లబ్ధిదారురాలికి పెంచిన పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్, జెడ్పీటీసీ, ఎంపీపీ

పాములపాడు: పింఛన్ దారులకు రూ.3 వేలు పింఛన్ ఇస్తానని ఇచ్చిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చాడని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పెంచిన పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. అలాగే మండలంలో మరో 51 మందికి నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఇంతవరకు రూ.3 వేలు పింఛన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఒక్కటేనన్నారు. ప్రతి అవ్వాతాత మోములో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిని మించి పథకాలు అమలు చేస్తూ సీఎం వైఎస్ జగన్ తండ్రిని మించిన తనయుడు అనిపించుకుంటున్నరని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ సరోజినీ వర్ధినియ, ఎంపీడీఓ గోపీకృష్ణ, తహసీల్దార్ రత్నరాధిక, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, సర్పంచులు రుద్రవరం రామస్వామి, వేంపెంట మాణిక్యమ్మ, కో ఆప్టెడ్ ముర్తుజావలి, పీఎంసీ చైర్మన్ షేక్షాఅలి, వైఎస్సార్ సీపీ నాయకులు రాములమ్మ, శివలింగం, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో పింఛన్ల పంపిణీ

కొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ పింఛన్ కానుక పెంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ పాల్గొన్నారు. పెంచిన పింఛన్లను జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కుసుమలత లతో కలసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హామీలో భాగంగానే రూ.2750 ఉన్న పింఛన్ మొత్తాన్ని నూతన సంవత్సరంలో జనవరి నుంచి రూ.3,000 చేశారన్నారు. గత టీడీపీ పాలనలో పింఛన్ తీసుకోవాలంటే రోజులు పట్టేదన్నారు. ఇప్పుడు జగనన్న గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటివద్దకే పింఛన్‌ను తెల్లవారకముందే అందిస్తున్నారన్నారు. మండలంలో 4,279 మంది లబ్ధిదారులకు పింఛన్‌పెంపు వర్తించిందని చెప్పారు. ఈ నెల 63 మందికి కొత్తగా పింఛన్లను మంజూరు చేశారని తె కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, సర్పంచులు మారెన్న, విజయ్‌కుమార్, శోభలత, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీ స్రవంతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జీఎండీ రఫీ, సాయిరాం, పోత సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే రావాలి



ముసిలొల్ల గురించి పెద్ద మనసుతో ఆలోచించిన జగన్‌రెడ్డినే మళ్లీ ముఖ్యమంత్రి అయ్యి పాలించాలి. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచి రూ.3వేలు ఇచ్చారు. ఇంతకు ముందు పింఛన్ డబ్బులు తీసుకోవడానికి చౌడమ్మ దేవాలయం కాడికి కాళ్లీడుసుకుంటూ పోయేటోళ్లం. ఇప్పుడు వలంటీరు ఇంటికి కాడికొచ్చి పింఛన్ డబ్బులు ఇస్తున్నారు. అప్పటి బాధలు తప్పినాయి. ముసలోళ్లకు ఇంతకంటే ఏమి కావాలి. –శాంతమ్మ, పాములపాడు.

మాట నిలబెట్టుకున్నాడు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు. పింఛన్ రూ.3000లకు పెంచుతానని ఓట్లప్పుడు చెప్పాడు. విడతల వారీగా పెంచుతూ ఇప్పుడు రూ.మూడు వేలు చేశాడు. మా ఆనందం మాటల్లో చెప్పలేకుంటున్నాము. ఇప్పటి నుంచి ప్రతి నెల మూడు వేలు తీసుకుంటాం. –మౌలాలి, జూటూరు